## :: సుందరకాండ పఠనం – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 29.12.2020 ::

**01.** పల్లవి : తానె తానె ఇందరి గురుడు ।
సానబట్టిన భోగి జ్ఞానయోగి ॥ ॥ తానె ॥

**02.** చరణం : అపరిమితములైన యజ్ఞాలు వడిజేయ ।
ప్రపన్నులకు బుద్ధి పచరించి ।
తపముగా ఫలపరిత్యాగము సేయించు ।
కపురుల గరిమల కర్మయోగి ॥ ॥ తానె ॥

**03.** చరణం : అన్ని చేతులును బ్రహ్మార్పణ విధిజేయ ।
మన్నించు బుద్ధులను మరుగ జెప్పి ।
ఉన్నత పదమున కొనరంగ కరుణించు ।
పన్నగ శయనుడె బ్రహ్మ యోగి ॥ ॥ తానె ॥

**04.** చరణం : తనరగ కపిలుడై దత్తాత్రేయుడై ।
ఘనమైన మహిమ శ్రీ వేంకటరాయడై ।
ఒనరగ సంసార యోగము కృపసేయు ।
అనిమిష గతులను అభ్యాసయోగి ॥ ॥ తానె ॥

- - -